ప్రజాశక్తి

గురువారం 18 మే 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

తాగునీటి సమస్య మాటే రాకూడదు

- పల్నాడు డిఆర్‌సి సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి
- పలు సమస్యలపై ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రశ్నలు
- జూన్ రెండోవారంలో వరికపూడిశెలకు శంకుస్థాపన : పిన్నెల్లి

వేదికపై మంత్రులు, జిల్లా అధికారులు

ప్రజాశక్తి - నరసరావుపేట

జిల్లాలో సమస్యలేమీ లేకుండా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తాగునీటి అంశంపై ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ తాగునీరు లేదు అనే మాట రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కాసు కన్వెన్షన్‌లో జిల్లా సమీక్ష కమిటీ (డిఆర్‌సి) 3వ సమావేశం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హాజరుకాగా తాగునీరు, వ్యవసాయం, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ, విద్య, గృహ నిర్మాణం, రెవెన్యూ తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, పథకాల పురోగతిని కలెక్టర్ వివరించారు. దాచేపల్లి, 2లో

వరికపూడిశెలపై ఎమ్మెల్సీ కెఎస్ ప్రశ్న

సమావేశంలో పలు అంశాలపై ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రశ్నించారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ అటవీశాఖ పర్యావరణ అనుమతులు లభించాయని ఇటీవల చేసిన ప్రకటనల్లో వాస్తవమెంతని ప్రశ్నించారు. అనుమతులకు సంబంధించిన వివరాలు బహిరంగ పరచాలని, నిధుల కేటాయింపు, ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో? చెప్పాలన్నారు. దీనికి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్పందిస్తూ ప్రాజెక్ట్‌కు అనుమతులు లభించాయని, నిధుల కేటాయింపుపై సిఎంతో మాట్లాడి జూన్ రెండో వారంలో శంకుస్థాపన చేస్తామని చెప్పారు. 2లో

ఘటనా స్థలిలో రోడ్డుపై పడి ఉన్న మృతదేహాలు.. విలపిస్తున్న తోటి కూలీలు..

తెల్లవారిన కూలిబతుకులు

తెలంగాణకు చెందిన వలస కూలీల ఆటోను ఢీకొట్టిన లారీ- ఆరుగురు దుర్మరణం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల/దాచేపల్లి

పొట్టచేత పట్టుకుని రాష్ట్ర సరిహద్దు దాటి ప్రతిరోజూ క్షేమంగానే ప్రయాణిస్తున్నా బుధవారం మాత్రం మృత్యువు ఎదురొచ్చింది. మరో గంటలో పని ప్రదేశానికి వెళ్తారనగా అప్పటికే కిక్కిరిసిన ఆటోలో కూనికిపాట్లు పడుతున్న వలస కూలీలను మృత్యువు లారీ రూపంలో కబళించింది. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు గిరిజనులు మృత్యువాత పడిన ఘటన దాచేపల్లి మండలం పొందుగుల వద్ద బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. తెలంగాణలోని నల్గొండ జిల్లా దామరచర్ల మండలం నరసాపురానికి చెందిన కూలీలు కొద్దిరోజులుగా గురజాల మండలంలో చివరి మిర్చి కోతలకు వస్తున్నారు. ఉదయం ఆరేడు గంటలకల్లా పనిలోకి వెళ్లి మధ్యాహ్నం 11.30-12 గంటలకు తిరుగు పయనమవుతారు. ఈ క్రమంలో బుధవారం పొద్దున్నే గురజాల మండలం పులిపాడుకు 23 మంది కూలీలు బయలుదేరారు. తెల్లవారుజామున 5 గంటలకు మరో గంటలో పని ప్రదేశానికి వెళ్తారనగా అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై దాచేపల్లి మండలం పొందుగులలోని రామాలయం వద్దకు రాగానే ఎదురుగా మరో లారీ వచ్చి కూలీల ఆటోను ఢీకొట్టింది. బేస్లావత్ పార్వతి (38), వడితే సక్రు (37), 2లో

26న రాజధానిలో సిఎం జగన్ తొలిసభ!

- రైతుల నిరసనపై నియంత్రణ ఎలా?
- పోలీసులకు సవాల్‌గా పట్టాల పంపిణీ సభ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన పేదలకు రాజధాని గ్రామాల్లో ఇవ్వనున్న ఇళ్లపట్టాలను ఈనెల 26న తుళ్లూరు మండలం వెంకటపాలెంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మూడు రాజధానుల అంశం ప్రకటించిన తరువాత 29 గ్రామాల రైతులు గత 1250 రోజులుగా ఉద్యమం కొనసాగిస్తున్నారు. 2019 డిసెంబరు17 తరువాత ఇప్పటి వరకు రాజధాని గ్రామాల్లో సిఎం జగన్ సభలు జరగలేదు. మూడున్నరేళ్లుగా వెలగపూడిలోని సచివాలయానికి కూడా భారీగా పోలీసు బందోబస్తు మధ్య వచ్చి వెళ్తున్నారు. ఏడాదికి రెండు మూడు సార్లు జరిగే అసెంబ్లీ సమావేశాలు, మంత్రివర్గ సమావేశాల నిమిత్తం తాడేపల్లి నుంచి వెలగపూడికి వస్తున్న సిఎంకు రాజధాని గ్రామాల్లో రైతులు నిరసన కన్పించకుండా పోలీసులు పరదాలు అడ్డుపెడుతున్నారు. 2లో

లే అవుట్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం

వడదెబ్బతో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని పేరేచర్లలో వడదెబ్బకు గురై వృద్ధుడు బుధవారం మృతి చెందారు. గ్రామానికి చెందిన జివ్వాది నాగేశ్వరరావు (64) మంగళవారం మధ్యాహ్నం ఎండ తీవ్రతకు ఉపశమనం కోసమని ఇంటికి దూరంగా ఉన్న దుకాణం వద్దకు శీతలపానియం కోసం వెళ్లాడు. అయితే ఎండ తీవ్రత, వడగాలులకు మరింత అలసటకు గురై వెంటనే ఇంటికి వచ్చి మంచంపట్టాడు. మంగళవారం రాత్రికి పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో కుటుంబీకులు ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా నాగేశ్వరరావు మృతి చెందారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు.

మృతుడు నాగేశ్వరరావు (ఫైల్)

దూరవిద్య డిగ్రీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో మార్చిలో జరిగిన దూరవిద్య డిగ్రీ ఫలితాలను విసి పి.రాజశేఖర్ బుధవారం విడుదల చేశారు. బిఎ, బీకాం, బిఎస్‌సి, బిహెచ్‌ఎం, బిబిఎ, బిబిఎం ఫలితాలను దూరవిద్య వెబ్‌సైట్ నుండి పొందవచ్చన్నారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 29వ తేదీ లోపు ఒక్కో పేపర్‌కు రూ.770 చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

వైసిపి కార్పొరేటర్ల అసంతృప్తి

వంగల హేమలత రాజీనామా అస్త్రం

అదే బాటలో మరికొందరు

సమన్వయంతో పనిచేయండి

వైసిపి ప్రజా ప్రతినిధుల సూచన

5 లో

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీ రంగిశెట్టి సావిత్రి గారు

కీర్తిశేషులు శ్రీ రంగిశెట్టి శివప్రసాద్‌రావు గారి భార్య శ్రీ రంగిశెట్టి సావిత్రి గారి మరణం ఆ కుటుంబానికి తీరనిలోటు. వారికివే మా జోహార్లర్పిస్తూ... వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

యేమిసాని రమేష్ (స్టాలిన్)

జెట్టి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి

వి.సాంబశివరావు, సిపిఎం సీనియర్ నాయకులు

వై.బ్రహ్మేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు

బుస్సా చిరంజీవి, సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

గొర్రిపాటి శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి

20లోగా అక్రిడేషన్ పత్రాలు ఇవ్వండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలలో పని చేస్తున్న పాత్రికేయులు న్యూస్ ఏజెన్సీలు, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులు అక్రిడేషన్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత సంబంధిత పత్రాలను ఈనెల 20వ తేదీలోగా ఇవ్వాలని సమాచార పౌరసంబంధ శాఖ జిల్లా డిప్యూటీ డైరక్టర్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్‌లో అప్లోడ్ చేసిన పాత్రికేయులు దరఖాస్తుతో పాటు డాక్యుమెంట్స్ , మేనేజ్మెంట్ జారీ చేసిన సిఫార్సు లేఖలు, ఫోటోలు (రెండు) జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బ్రాడీపేట కార్యాలయంలో శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు స్క్రూటిని నిమిత్తం తప్పక అందజేయాలని కోరారు.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎపిజిఇఎ నాయకులు

ఓపిఎస్ సాధన సమితి ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

సిపిఎస్ రద్దు చేస్తామని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఓపిఎస్ సాధన సమితి చైర్మన్ ఫయాజ్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో బుధవారం ఓపిఎస్ సాధన సమితి నూతన జిల్లా కమిటీ ఎన్నికైంది. నూతన కార్యవర్గాన్ని ఏపీజిఈఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ చాంద్‌బాషా, కెవిఎస్ శివారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మహేష్‌బాబు, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, భరత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ దేశంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని మార్చుకొని ఓపిఎస్ అమలు దిశగా అడుగులు వేస్తున్నాయని, అదే బాటలో మన రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ తక్షణం ఓపిఎస్‌ను అమలు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఓపిఎస్ సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, పి. నాగరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా దాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జ్ఞానదేవ్, ట్రెజరర్‌గా మహేశ్వరి ఎన్నికయ్యారు.

చేనేత రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

చేనేత రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత ఐక్య వేదిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చల్లపల్లి సత్యం అన్నారు. మండలంలోని లగడపాడులో బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం తరవాత చేనేత రంగం మీద లక్షలాది మంది చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ఈ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, చేనేత వస్త్రాలపై 5 శాతం జిఎస్‌టి విధించడమే కాకుండా చేనేతకు ఉపయోగించే నూలుకు వేసే రంగులు రసాయనల పై కూడా 18 శాతం జీఎస్టీ దారుణమని విమర్శించారు. ప్రభుత్వాల చర్యలతో చేనేత వస్త్రాలు ధరలు పెరిగ్గా కార్మికులు మజూరీ మాత్రం పెరగలేదని అన్నారు. మరోవైపు చేనేతకు పోటీ ఇచ్చే పవర్ లూమ్స్ వస్త్రాలపై కేవలం 6శాతం జీఎస్టీ మాత్రమె విధించారన్నారు. ఈ విధానాలపై చేనేతలు పోరాడాలన్నారు.

వికలాంగులకు స్కూటీల పంపిణీ

వికలాంగులకు స్కూటిలు అందజేస్తున్నమద్దాలిగిరి, ఏసురత్నం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దాలి గిరి కార్యాలయంలో బుధవారం విక లాంగులకు స్కూటిల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మద్దాలి గిరితో పాటు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ పఠాన్ ముంతాజ్ 10 మందికి వికలాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలను అందచేశారు. ఎమ్మెల్యే మద్దాలగిరి మాట్లాడుతూ వికలాంగుల దైనందిన కార్య క్రమాలకు నేడు వాహనాల ఆవశ్యకత ఎంతో అవసరమని గుర్తించిన సిఎం జగన్ వారికి వాహనాల పంపిణీకి సహ కారం అందించిందని తెలిపారు. వికలాంగులకు పెన్షన్‌ను కూడా ప్రభుత్వం అందజేస్తుందని ప్రభుత్వం ఆసరాగా నిలిచిందని అన్నారు. వికలాంగుకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆసరా కల్పించాలన్న లక్ష్యంతో అన్ని రంగాలలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి కార్పోరేషన్ ద్వారా ఉచిత సహాయ ఉపకరణాలను ప్రభుత్వం అందిస్తోందని, ఇది దశల వారీగా నిరంతరం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వంలో మానవతా దక్పదం తో ఆలోచన చేసి వందశాతం సబ్సిడీతో ఉచితంగా వాహనాలను ప్రభుత్వం మంజూరూ చేసిందని తెలిపారు. యేసురత్నం మాట్లా డుతూ జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కులా మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణి కంగా చూసుకొని నియోజకవర్గానికి 10 మూడు చక్రాల బండ్లను అర్హులైన వారికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వైసిపి నాయకులు తెలుకుట్ల యోగేశ్వర రావు, గెదల రమేష్, షేక్ రోషన్, అందుగుల సంతోష్, అచ్చాల వెంకట రెడ్డి, డివిజన్ ఆంజనేయులు, మహమ్మద్ బాబు ఖాన్, మదాసు కిరణ్, మున్నా , రమేష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి-నాదెండ్ల

అంబేద్కర్ యూత్,నాదెండ్ల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు, గుంటూరు-కృష్ణ-యన్టీఆర్ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ బుధవారం హాజరయ్యారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ నాదెండ్ల గ్రామంలోని అం బేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ కమిటీ శ్రీనివాస్, రాంబాబు,సాల్మన్,గణేష్ ఇంకా వీరి మిత్రబృందం ,గ్రామ పెద్దలు సహకారంతో టోర్నమెంట్ నిర్వ హించడాని అభినందించారు.అనంతరం ఈ టోర్న మెంట్ లో మొత్తం50టీములు పాల్గొన్నారు. వీరిలో ప్రథమ విజేతగా ఎన్‌జిఎస్ టీం చిలకలూరి పేట రూ. 25,000, ద్వితీయ ప్రైజ్ జగన్ యూత్ నాదెండ్ల రూ.15,000, తృతీయ ప్రైజ్ అంబేద్కర్ యూత్ నాదెండ్ల వారు గెలుపొందారు వీరందరికీ ప్రైజ్ మనీ , షీల్డ్ లను అందించారు.

తాగునీటి సమస్య మాటే రాకూడదు

(మొదటి పేజీ తరువాయి)

పిడుగురాళ్ల మండలాల్లో సుమారు 3000 మంది వరకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయలేదని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మంత్రి దష్టికి తేగా జూన్ రెండో వారం లోపల అందరికీ పట్టాలిచ్చేలా చూస్తామని మంత్రి చెప్పారు. ఏయే ప్రాంతాల్లో ఏయే మిర్చి విత్తనాలు అవసరమో వాటిని రైలు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తామని, వివరాలను అధికారులు నివేదించాలని చెప్పారు. పంట నష్టంపై ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రశ్నకు స్పందిస్తూ 430 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, 266 ఎకరాల వరకు 33 శాతం పంట నష్టం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి చెప్పారు. వినుకొండ ప్రాంతంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు సిఎం హామీనిచ్చారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గుర్తు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని సమాధానమిచ్చారు. ట్రామా కేర్ సెంటర్‌నూ ఏర్పాటు చేస్తామన్నారు. పిడుగురాళ్లలో వైద్యకళాశాల ఏర్పాటుకు మెడికల్ కౌన్సిల్ అనుమతులు రావాల్సి ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా మాట్లాడుతూ జిల్లాలో రూ.9.88 కోట్ల పనులు చేపట్టామని, మరో రూ.2.80 కోట్లతో పనులు చేపడతామని చెప్పారు. సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

వరికపూడిశెలపై ఎమ్మెల్సీ కెఎస్ ప్రశ్న

(మొదటి పేజీ తరువాయి)

వినుకొండ డిగ్రీ కళాశాల భూముల అన్యాక్రాం తంపై ఎమ్మెల్సీ ప్రస్తావించగా అదేమీ లేదని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. టిడిపి హయాంలో కొంతమంది పేదలు 10 ఎకరాలు ఆక్రమించి గుడి ెలు వేశారని, కళాశాల భూములు అన్యంక్రాంతం కాకుండా పరిరక్షణలో భాగంగా 15 ఎకరాలకు ప్రహరీ నిర్మించామని చెప్పారు. దీనిపై ఎమ్మెల్సీ కె.ఎస్ ప్రతిస్పందిస్తూ పరిరక్షణ అయితే కళాశాల స్థలం మొత్తం ప్రహరీ ఎందుకు కట్టలేదని, అత్యవసర పరి స్థితుల్లో వినియోగించాల్సిన రూ.కోటి మినరల్ ఫండ్స్ అప్పటి కలెక్టర్ ద్వారా, రూ.70 లక్షలు మున్సిపాలిటీ నిధులు ప్రహరీ నిర్మాణానికి వినియోగించి నిధుల దుర్వినియోగానికి ఎందుకు పాల్పడ్డారని నిలదీశారు. దీనికి ఎమ్మెల్యే సమాధానం చెప్పలేకపోయారు. ఇన్‌ఛార్జి మంత్రి కలుగజేసుకుని కాలేజీ భూములను పరిరక్షిస్తామని హామీనిచ్చారు. కౌలు గుర్తింపు కార్డులు లక్ష్యం 40 వేలు కాగా లక్ష్యాన్ని అధిగమించి 3 వేలకు పైగా గుర్తింపు కార్డులు మంజూరు చేశామని చెబుతున్నా గుర్తింపు కార్డులు పొందిన కౌలు రైతులకు రుణాల మంజూరులో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని లక్ష్మణరావు విమర్శించారు. అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయినా మొక్కుబడిగానే పరిశీలించారని ఆగ్రహం వెలి బుచ్చారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళు మందకోడిగా సాగుతున్నాయని, మార్క్‌ఫెడ్ ద్వారా పూర్తిస్థాయిలో కొనాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలోని నాగార్జున సాగర్ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి జంక్షన్ సమీపంలోని నాగార్జునసాగర్ రహదారిపై ఉన్న గ్యాస్ గోడౌన్‌లో వాచ్మెన్‌గా పనిచేసే దొర గట్ల బాబురావు(55) కొత్తపల్లి గ్రామంలోని కుమార్తె ఇంటికి వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. మాచర్ల నుండి సాగర్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతున్న నక్క పున్నారావు బాబురావును వెనక నుండి ఢీకొట్టడంతో బాబురావు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం పై నుండి పడిపోయిన పున్నారావుకు గాయాలయ్యాయి. మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పున్నారావుకు చికిత్స అందిస్తున్నారు. గ్యాస్ గోడౌన్‌లో వాచ్మెన్‌గా పనిచేస్తున్న బాబురావు స్వగ్రామం మండాది. గత రెండేళ్లుగా గ్యాస్ గోడౌన్ లో భార్యతో కలిసి వాచ్మెన్‌గా పని చేస్తున్నాడు. అక్కడే నివాసం ఉంటున్నాడు. గాయాలపాలైన నక్కా పున్నారావు ది మాచర్ల మండలం ఏకోనాంపేట గ్రామము. రోజు అక్కడ నుండి మాచర్ల వచ్చి ఓ మిఠాయి దుకాణంలో పనిచేసి వెళుతుంటాడు. తిరిగి వెళ్లే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగింది. విజయపురి సౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవ శాత్తు బాలుడు మృతి చెందాడు. ఈ సం ఘటన సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామంలో బుధవారం సాయంత్రం జరి గింది. తెలంగాణ రాష్ట్రం సుల్తానా బాద్ కు చెందిన తన్నీరు మనోజ్ (14) చేపల చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందాడు. ఇటీవల బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి తల్లిదండ్రులతో కలిసి వచ్చాడు. తోటి పిల్లలతో కలిసి కందులవారి పాలెం రోడ్డులో ఉన్న చెరువులో ఈత కొట్టేందుకు దిగారు. చెరు వులో వున్నా కుంటలోకి దిగి ప్రమాదవ శాత్తు బాలుడు మృతి చెం దాడు. తల్లితంఢ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఎలాంటి పోలీస్ కేసు నమోదు కాలేదు.

26న రాజధానిలో సిఎం జగన్ తొలిసభ!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పరదాల చాటున సిఎం పర్యటిస్తున్నారని టిడిపి, జనసేన నాయకులు పలుమార్లు వ్యంగాస్త్రాలు సంధించారు. రాజధాని ఉద్యమం ప్రారంభమైన తర్వాత గతేడాది కరకట్ట విస్తరణ పనులకు శంకుస్థాపనలో సిఎం పాల్గొన్నా అప్పట్లో భారీ సభ జరగలేదు. గత మూడున్నరేళ్లలో అధికారిక, రాజకీయ పరమైన సభల్లోనూ సిఎం పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో రాజధానిలో తొలిసారిగా ఈనెల 26న వెంకటపాలెంలో ఇళ్ల స్థలాల పంపిణీకి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే సిఎం పర్యటనలో రైతులు నిరసన తెలపకుండా ఎలా వ్యవహరించాలనే అంశంపై అధికారులు తర్జన భర్జనలు పడుతున్నారు. వెంకటపాలెం సమీప గ్రామాలకు చెందిన రైతులు, స్థానికులను ఎలా నియంత్రించాలా? అని పోలీసు అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వైసిపికి దూరం కావడంతో బాపట్ల ఎంపి నందిగం సురేష్, నియోజకవర్గం వైసిపి కన్వీనర్ కత్తెర సురేష్ సిఎం సభ జయప్రదంపై దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.

లే అవుట్‌ల పరిశీలించిన అధికారులు

వెంకటపాలెం, కృష్ణాయపాలెంలో ఏర్పాటు చేస్తున్న లేఅవుట్‌లను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్, గుంటూరు ఆర్‌డిఒ ప్రభాకరరెడ్డితో కలిసి ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ పరిశీలించారు. అభివృద్ధి పనులు, హద్దు రాళ్ల ఏర్పాటు, అప్రోచ్ రహదారుల నిర్మాణం తదితర పనులు పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు.

తెల్లవారిన కూలిబతుకులు

(మొదటి పేజీ తరువాయి)

భూక్య పద్మ (31), మాతోతు కవిత (34), ఇస్లావత్ మంజుల (30), భూక్య నాని (60) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కాగా వారిని దాచేపల్లిలోని ఒ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదం నేపథ్యంలో ఆ మార్గంలో వాహనాలు భారీగా నిలిచాయి. దాచేపల్లి సిఐ బిలాలుద్దీన్ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా హైవేలో పొందుగుల వద్ద 300 మీటర్ల వరకూ డివైడర్ లేకపోవడం, హైవే నిర్మాణానికి ముందు ఏ రహదారి అయితే ఉందో అదే దారిని విస్తరించకపోవడంతో అది కుదించుకుపోయినట్లు ఉండడం ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు.

మంచి మెజీషియన్లుగా తయారు కావాలి

- ప్రముఖ ఇంద్రజాలికులు క్రాంతికార్
- పూర్తయిన మ్యాజిక్ శిక్షణ -
- నేడు విజయవాడ ఎంబివికెలో ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

బాలలు భవిష్యత్తులో మంచి మెజీ షియన్లుగా తయారు కావాలని ప్రముఖ ఇంద్రజాలికులు క్రాంతికార్ ఆకాంక్షించారు. అమరావతి బాలోత్సవం, మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి కుంచనపల్లి అం`విందు హైస్కూల్, విజయవాడ బాలోత్సవ భవన్ పిల్లలకు మ్యాజిక్ శిక్షణ బుధవారంతో పూర్తయ్యింది. గురువారం విజయవాడలోని ఎంబివికెలోని ఆడిటోరియంలో పుర ప్రముఖులు, పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు వందలాది మంది ప్రజల ముందు తాము నేర్చుకున్న మ్యాజి క్‌ను ప్రదర్శించనున్నారు. ఇందుకు సంబం ధించి ట్రైల్స్ బుధవారం పిల్లలకు నేర్పించారు. సుమారు పది రకాల మ్యాజిక్ ట్రిక్కులు పిల్లలు నేర్చుకున్నారు. విశ్రాంత ఎంపిడిఒ ఆదినారాయణ తన కళ్లకు గం తలు కట్టుకుని బ్లాక్ బోర్డుపై పిల్లలు సూచిం చిన పండ్ల పేర్లను చెప్పి అం దరినీ ఆశ్చర్యచకితులను చేశారు. ఈ సందర్భంగా క్రాంతికార్ మాట్లాడుతూ గత 13 రోజుల నుంచి అత్యంత క్రమశిక్షణతో మ్యాజిక్‌లో శిక్షణ పొందిన పిల్లలకు అభినందనలు తెలిపారు. నేర్చుకోవాలనే పట్టుదల, కృషి పిల్లల్లో ఉన్నట్లు తాను గమనించినట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగిం చాలని కోరారు. వచ్చే సమ్మర్ మ్యాజిక్ క్యాంపులో మరింత ఎక్కువ మంది శిక్షణకు హాజరై ఈ ప్రాంతంలో అధిక సం ఖ్యలో మేజీషియన్లు ఉన్నారనే సంకేతాలు ప్రజలు అందజేయాలన్నారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం, విజయవాడ ఎంబి విజ్ఞాన కేం ద్రం మ్యాజిక్ నేర్చుకునే పిల్లలను శిక్షణకు తీసుకురావ డానికి చొరవ చూప`డం అభినందనీయ మన్నారు. మ్యాజిక్ నేర్చుకోవ డం ద్వారా చురుగ్గా పని చేయగలుగుతారని చెప్పారు. మూఢనమ్మకా లకు దూరంగా ఉం డాలన్నారు. అత్యంత నైపుణ్యత పిల్లల్లో ఉం దని కొనియాడారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధి కారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ 13 రోజుల పాటు శిక్షణ ఇవ్వడానికి కుంచనపల్లి అరవింద హైస్కూల్ యాజమాన్యం సహకరించినందుకు ప్రిన్సి పాల్ బి.ఇంద్రా ణికి అభినందనలు తెలి పారు. గురువారం విజయవాడ రాఘవయ్య పార్కు వద్ద గల ఎంబి విజ్ఞాన కేంద్రంలో 13 రోజుల పాటు నేర్చుకున్న వివిధ రకాల మ్యాజిక్‌ను బాల మేజీషియన్లు అందరి ముం దు ప్రదర్శిస్తా రని చెప్పారు.

సాయంత్రం మూడు గంటల నుంచి మరొకసారి పిల్లలకు మ్యాజిక్ ప్రదర్శనకు సంబంధించిన మెళ కువలు క్రాంతికార్ నేర్పిస్తారని తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు పిల్లల మ్యాజిక్ షో ప్రారంభమవు తుందని తెలిపారు.

ఏసీ బాక్స్‌లో షార్ట్ సర్క్యూట్

ఇంటి సీలింగు, ఫర్నిచర్ దగ్ధం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఏసీ బాక్స్ షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం జరిగిన సం ఘటన సత్తెనపల్లి పట్ట ణంలో మంగళవారం అర్ధ రాత్రి 12 గంటల సమ యంలో జరిగింది. బాధి తులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బైపాస్ రోడ్డు,కేరళ హెూటల్ సమీపంలో ప్రముఖ న్యాయవాది కంబాల అనిల్ కుమార్ తన స్వగహంలో నివాసం ఉంటున్నారు. ఆయన ఇంటిపై అంతస్తులో బట్టల వ్యాపారి దేసు శ్రీనివాసరావు అద్దెకు నివాసం ఉంటున్నారు. శ్రీనివాసరావు నివాసం ఉంటున్న ఇంటిలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఏసీ బాక్స్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో ఏసీ బాక్స్ పైన ఇంటి సీలింగ్ పూర్తిగా దగ్ధమై కుప్పకూలి క్రిందపడింది.దీంతో ఇంటిలో ఉన్న ఫర్నిచర్ కాలిపోయింది.అంతేగాక ఆ ఇంట్లో అద్దెకు ఉంటున్న బట్టల వ్యాపారి శ్రీనివాసరావు కు చెందిన బట్టలు కూడా దగ్ధమైనాయి. ఈ క్రమంలో ఇంటిలోని వారంతా ఒకసారిగా బయటకు వచ్చి అగ్నిమాపక సిబ్బందికి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక వాహనం సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశాయి. పట్టణ సీఐ యూత్ శోభన్ బాబు పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని పరిశీలించారు. ప్రాణం నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇంటి సీలింగు, ఫర్నిచర్,బట్టలు దగ్ధం అవ్వడంతో సుమారు నాలుగు లక్షల రూపాయలు నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

కార్మికుల రక్షణ చర్యలు చేపట్టాలి : ఎం రవి

ప్రజాశక్తి - తుళ్లూరు: రాజధాని ఇళ్ల స్థలాల లే అవుట్ లలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టాలని రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పులతో కార్మికులు అస్వస్థతకు గురవుతున్నారని చెప్పారు. పని ప్రదేశంలో కార్మికులకు టోపీలు ఇవ్వాలన్నారు. గురువారం లే అవుట్ లలో పనిచేస్తూ పూజల కొండమ్మ అనే కార్మికురాలు తీవ్ర అస్వస్థతకు గురైందన్నారు. కొండమ్మ ను నిడమర్రు ప్రభుత్వా సుపత్రికి, అనంతరం ఎ యిమ్స్‌కు తీసుకెళ్లడం జరిగిందన్నారు.లే అవుట్ ల వద్ద అంబులెన్స్ లను ఉంచాలని,కార్మికులకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఉదయం 11 గంటల తరువాత కార్మికులతో పని చేయించడం నిలుపుదల చేయాలని రవి కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి - వినుకొండ

వామపక్ష ప్రజాతంత్ర శక్తులు అన్ని ఒకే వేదిక మీదకు సంఘటితమై 2024 ఎన్నికలలో మతోన్మాద ఆర్థిక ఆరాచక వాద ప్రభుత్వాలైన నరేంద్ర మోడీ, జగన్ మోహన్ రెడ్డి లను గద్దించేందుకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలను తిప్పికొడుతూ పల్నాడు జిల్లా సమగ్ర అభివద్ధికై పోరాడుదాం అంటూ గత నెల రోజులుగా చేపట్టిన ప్రచార యాత్ర ముగింపు సందర్భంగా మంగళవారం పలనాడు జిల్లా వినుకొండ పట్టణంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అధ్యక్షతన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో ప్రజలకు వంద రోజుల్లో మేలు చేస్తానంటూ అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ హామీలు అమలుపరచకపోగా దేశంలో మతచిచ్చు రేపి అల్లకల్లోలం సృష్టిస్తున్నాడని రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. దేవుడు పేరుతో రాజకీయం చేస్తూ డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకోవడం తప్ప తొమ్మిదేళ్ల పాలనలో దేశానికి బిజెపి పాలకులు ఏం చేశారో ప్రజలకు జవాబు చెప్పాలని రామకష్ణ అన్నారు. మోడీ పాలనలో పేదలు మరింత ఆర్థిక అసమానతలు అనుభవిస్తుంటే ఆర్థిక నేరగాళ్లు బ్యాంకులను లూటీ చేసి విదేశాలకు పారిపోయిన సంఘటనలు బిజెపి పాలనలోనే చూసామన్నారు. ఇక దేశంలో ధరలు తగ్గలేదు అవినీతి పెరిగింది రైతులకు ఆత్మహత్యలే శరణ్యం నిరుద్యోగం పెరిగింది ఇవన్నీ కూడా బిజెపి పాలనలోని జరిగాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో జగన్ పరిపాలన చూస్తుంటే పిచ్చోడి చేతికి రాయి అందినట్లుగా ఉందని దుయ్యబట్టారు. చంద్రబాబు ఇంటిని జప్తు చేయడం అనేకమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం వంటి కక్ష సాధింపు చర్యలతో జగన్కు పిచ్చి తారస్థాయికి చేరిందని అన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లా ఓటమి ఖాయమని, కొండమీద స్థలాలు కొండ చుట్టూ స్థలాలు అన్ని ఎమ్మెల్యే సొంతం చేసుకోవాలని, నిరుపేదలు గూడు కట్టుకొని ఉంటే చూడలేని ఎమ్మెల్యే కూల్చివేతలను, కనీస సౌకర్యాలను కల్పించకుండా చేయడం దుర్మార్గమన్నారు. అరాచక మతోన్మాద శక్తులైన బిజెపి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాలను తుద ముట్టించేందుకు ప్రజలు సంఘటితమై ముందుకు రావాలని రామకృష్ణ పిలుపునిచ్చారు బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, నాయకులు కాసా రాంబాబు, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న కె రామకృష్ణ

ప్రకటన

నా క్లయింటు పల్నాడు జిల్లా, వినుకొండ పట్టణ కాపురస్తులు మేడం రాఘవయ్య గారి కుమారుడు రమేష్ అందించిన సమాచారం ప్రకారము యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లైంట్ మాచర్ల మున్సిపల్ పరిధిలో సర్వేనెంబర్: 630లో 223.07 చ.గల నివాస గృహమును ది.27-08-2014న వుస్తేపల్లి అనసూయ వలన దఖలు దస్తావేజు ద్వారా పొంది నరసరావుపేట ఎస్.ఆర్.ఓ లో ద.నెం. 8984/2014 గా రిజిస్టర్ చేయించుకొని యున్నారు. సదరు దస్తావేజుకు లింకు దస్తావేజు నెం.2030/1998 అయివున్నది. నా క్లయింటు ది.04-05-2023న వినుకొండ పట్టణం లోని లాయర్స్ స్ట్రీట్ నందు లింకు ఒరిజినల్ ద.నెం. 2030/1998 ను పోగొట్టుకొని యున్నారు. చుట్టు పక్కల ఎంత వెతికినను సదరు దస్తావేజు దొరికి యుండలేదు. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై ఒరిజినల్ ద.నెం. 2030/1998 (లింకు దస్తావేజు) ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్ కి అందజేయవలసినదిగా కోరడమైనది.

స్థలం: వినుకొండ
తేది: 17-5-2023

ఇట్లు..
యలవర్తి శ్రీనివాసరావు,
న్యాయవాది
ఇండియన్ బ్యాంక్ వెనుక
కొత్తపేట, వినుకొండ టౌన్,
గుంటూరు జిల్లా.
సెల్ నెం. **9440835056**

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలోని మెకానికల్ ఇంజ నీరింగ్ విభాగంలో రెండు రోజుల పాటు అంతర్జాతీయ వర్చువల్ సదస్సు నిర్వహించినట్లు మెకానికల్ విభా గాధిపతి డాక్టర్ టి.విజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ లో ఆవిష్కరణలు, సవా ళ్లపై రెండు రోజుల అంతర్జాతీయ వర్చువల్ సదస్సును విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. కన్వీనర్ డా.టి.విజయకుమార్, కో-కన్వీనర్లు డా.ఎస్.ఎన్.పాఢీ, డా.ఎస్.ఎస్.రావు, డా.జి.మురళి నేతృత్వంలోని ఆర్గనైజింగ్ కమిటీ సదస్సును విజయవంతం చేయడంలో విశేష కృషి చేశారని అన్నారు. సదస్సులో డాక్టర్ టె.వై చివు, డాక్టర్ మామిళ్ల రవిశంకర్, డాక్టర్ హెలెన్, బాసిల్, డా. ఎస్. శక్తినాథన్, డా. వి. పాండురంగ, డా. ప్రదీప్ దీక్షిత్ లు శక్తి, పదార్థాలు, మైక్రోమిషన్స్, అటానమస్ వెహికల్ నావిగేషన్, శక్తి,పర్యావరణ పరి రక్షణలో గ్రాఫేన్ మిశ్ర మాల వంటి పలు ఆసక్తి కరమైన అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. ఇటీవల జరిగిన ఆవిష్కరణలు, మైక్రోసిస్టమ్స్ ప్యాకేజింగ్ కోసం నాన్‌కండక్టివ్ పదార్థాల మైక్రోమిషన్ అంశాల గురించి నిపుణులు ప్రసంగాలు చేసినట్లు తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్‌కు సం బంధించిన వివిధ అంశాలపై 46 మంది పాల్గొని ప్రదర్శనలు ఇచ్చినట్లు పేర్కొ న్నారు. నెట్ వర్క్ రంగంలోని ఇతర పరిశోధకుల తో తమ అను భవాలను పంచుకునే అవకాశం దొరకిందన్నారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థ సారధి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు , సిసిఒ డాక్టర్ ఎ.జగదీష్, స్కిల్ డెవలెప్మెంట్ డీన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్, వివిధ సంస్థల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.



ఆన్ లైన్ ద్వారా మాట్లాడుతున్న మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణులు డాక్టర్ టె.వెయ్.చివు

CERTIFICATE

Rc.No.65/2023-A **Date : 02-05-2023**

Revenue enquiry revels that Sri Shaikk John S/o Dudekula John. Ex Seopy R/o Tumrukota Village of Rentachintala Mandal is wife name & Date of Birth is recorded in her Aadhar Card and Pan Card as Shaik Gousan Bi W/o John and Date of Birth 01-07-1953. Therefore the applicant Name & her date of Birth may be certified as Shaik Gousan Bi W/o John and Date of Birth 01-07-1953 as per the Aadhar Card and Pan Card Hence Certified

Sd/- Tahasildar,
Rentachintala Mandal,
Palnadu District.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో యలమందారెడ్డి

పచ్చిరొట్ట ఎరువులతో భూసారం

ప్రజాశక్తి - కారెంపూడి

రైతులందరూ తమ పొలాలకు భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.యలమందారెడ్డి సూచించారు. మండలంలోని నరమాలపాడులో ఖరీఫ్ సాగుకు సమాయత్తం కార్యక్రమం కింద రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల సాగుతో భూసారం పెరుగుతుందని చెప్పారు. రైతులంతా తమ పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకుంటే పంట నష్టం సంభవించినప్పుడు బీమా వర్తిస్తుందని చెప్పారు. విఆర్ఒ ఎం.కోటేశ్వరరావు మాట్లాడుతూ కౌలురైతులంతా సిసిఆర్‌సి కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, కార్డు పొందిన వారికి రైతుభరోసా, పంటల బీమా వర్తిస్తుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు డి.లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగంలో ఏవో, వ్యవసాయ సిబ్బంది

వరిలో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి-బెల్లంకొండ

ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం కింద మండలంలోని మాచాయపాలెంలో బుధవారం వరి పొలంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. 5x5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోయగా 10.070 కిలోల తడిధాన్యం దిగుబడి వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో వ్యయసాయ సిబ్బంది ఎన్.వెంకట అయ్యప్ప, వై.శ్యామ్ ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

రేపు మృతవీరుల స్మారక సభ

ప్రజాశక్తి-క్రోసూరు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాల్పించిన మృతవీరు స్మాకర సభ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మండలంలోని 88 తాళ్లూరులో నిర్వహించనున్నట్లు సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు తెలిపారు. సభ జయప్రదం కోసం మండల కేంద్రమైన క్రోసూరులోని ఆమంచి భవన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో సత్తెనపల్లి పాత తాలూకా ప్రాంతంలో 17 మంది అమరులయ్యారని, వారి స్మృతికి చిహ్నం 88 తాళ్లూరులో ఏర్పాటు చేసిన స్మారక స్తూపాన్ని స్వాతంత్ర్య సమరయోధులు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆవిష్కరించారని గుర్తు చేశారు. 19న సుందరయ్య వర్ధంతి సభ, అమరుల స్మాకర సభ నిర్వహిస్తామని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మదర్ థెరిస్సా హాస్పిటల్ సౌజన్యంతో 88 తాళ్లూరులోని శివాలయం ప్రక్కన ఉన్న ఎంపిపి పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, క్రోసూరు గ్రామ కార్యదర్శి సిహెచ్.ఏసయ్య పాల్గొన్నారు.

అనుమతులపై అనుమానాలు

- వరికపూడిశెలపై కేంద్ర అటవీ శాఖ అంగీకరించినట్లు చెబుతున్న ప్రజాప్రతినిధులు
- ఇంకా బహిర్గతమవ్వని పత్రాలు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు ప్రాంతానికి జీవనాడైనా వరికపూడిశెల ప్రాజెక్టు విషయంలో పాలకులు దోబూచులాడుతున్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, 2008లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపనలు చేశారు. వీటిని చూపి ప్రజల్ని నమ్మించడం ద్వారా తమ పార్టీల అభ్యర్థులను ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలిపించుకున్నారు. గత ఎన్నికలప్పుడు వైసిపి సైతం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వాగ్దానం చేసింది. నరసరావుపేట ఎంపీ, వినుకొండ, మాచర్ల, గురజాలతో పాటు ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే స్థానాలను గెలిపించుకున్నారు. అయినా ప్రాజెక్టు నిర్మాణం ఇంకా పూర్తవ్వలేదు. అటవీశాఖ, జాతీయ వన్యప్రాణుల పర్యావరణ శాఖ నుండి అనుమతులు రాలేదని చెబుతూ కొన్నాళ్లు గడిపారు. అయితే ఇటీవల అనుమతులు లభించినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు ప్రకటించారు. అయితే ఆ అనుమతులు వచ్చినట్లు పత్రాలు చూపాలని రైతులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నా వాటిని చూపలేదు. ఇక్కడే పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్లోనూ నిధులు కేటాయించకున్నా రూ.1271 కోట్లు కేటాయించామంటూ అధికార పార్టీకి చెందిన వారు ప్రచారం చేశారు. ఎన్నికలు దగ్గర పడడంతో వైసిపి నేతలు అటవీ అనుమతులు వచ్చాయని పనులు త్వరలో ప్రారంభిస్తామని చెబుతున్నారా? అనే అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. మరోవైపు 47.8 ఎకరాల అటవీ భూమి మళ్లింపు కోసం అటవీ (పరిరక్షణ) చట్టం, 1980లోని సెక్షన్ 2 కింద ముందస్తు అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనను సమర్పించిందని రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానం వచ్చింది. ఇదే క్రమంలో ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర

వివరాలు ఇవ్వడం లేదని రాజ్యసభలో వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే గతంలో ప్రకటించారు. ప్రాజెక్ట్, వన్యప్రాణుల నివారణ ప్రణాళిక కోసం ఎస్సీ-నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ (ఎన్‌బిడబ్ల్యూఎల్) ఆమోదం తీసుకోవాలని, రికార్డ్ ఇన్ సర్టిఫికెట్ (ఆర్‌ఇసి) విభాగం కోరిన సమాచారం, పత్రాలు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంకా అందాల్సి ఉందని, వన్యప్రాణుల జాతీయ బోర్డు యొక్క స్టాండింగ్ కమిటీ ఆమోదం లేదా అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ఇంకా ప్రణాళికను సమర్పించలేదని అదే సందర్భంలో మంత్రి పేర్కొన్నారు. వీటన్నింటిని నేపథ్యంలో రాష్ట్రంలోని పాలకపార్టీ ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలపై పల్నాడు ప్రాంత వాసుల్లో నమ్మకం కుదరడం లేదు. ఒకవేళ నిజమే అయితే అందుకు తగిన ఆధారాలు చూపాలని, పనులు ప్రారంభించాలని ప్రజలు, ప్రాజెక్టు సాధన సమితి సభ్యులు కోరుతున్నారు.

ఉపాధి హామీని కూలీలే రక్షించుకోవాలి : వ్యకాస

ప్రజాశక్తి - అమరావతి

ఉపాధి హామీ చట్టంలో భాగంగా కూలీలకు ఏడాదిలో 200 పని దినాలు కల్పించాలని, రోజు కూలి రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పరిరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా అమరావతి, ధరణికోటలోని ఉపాధి హామీ పని ప్రదేశాలను బుధవారం సందర్శించారు. కూలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగారు. అనంతరం లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుల చొరవతో 2005లో ఈ చట్టం వచ్చిందని, దీని వల్ల కూలీల వలసలు తగ్గడంతోపాటు కూలి రేట్లు కూడా పెరిగాయని చెప్పారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ పథకాన్ని మరింత మెరుగుపరచడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతోందని చెప్పారు. అయితే కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక ఈ చట్టాన్ని నీరుగార్చడానికి యత్నిస్తోందని, అందులో భాగంగానే ఇటీవల బడ్జెట్‌లో నిధులు తగ్గించిందని తెలిపారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం పేరుతో రకరకాల నిబంధనలు తెచ్చిందని, కూలీలు ఉపాధి పనికి దూరమయ్యేటట్లుగా నిబంధనలు మారుస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కూలీల పైనే ఉందని, అందుకోసం సంఘం నిర్వహించే పోరాటాల్లో కలిసి

కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

రావాలని, 22న కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శులు బి.సూరిబాబు, ఎన్.వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ గతంలో 20 మందికి ఒక గ్రూపుగా ఉండి మేట్ల ద్వారా పనులు సక్రమంగా చేయించే వారని, ఇప్పుడు మెట్ల వ్యవస్థని రద్దు చేసినందువల్ల ఉపాధి హామీ పనుల నిర్వహణ కష్టంగా మారిందని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రద్దు చేయాలని పే స్లిప్పులు ఇవ్వాలని, సైట్ సూపర్వైజర్లకు మనిషికి రూ.10 చొప్పున అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై చేపట్టే కలెక్టరేట్ వద్ద ధర్నాకు ప్రతిగ్రామం నుండి కూలీలు హాజరవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సయ్యద్ మోహిద్దీన్ వలి, ఉపాధిహామీ మేట్లు పలుకూరి లక్ష్మి, దేవరపల్లి వీరమని, కె.సింగారమ్మ, చిలకా కోటేశ్వరమ్మ, పి.వెంకటరమణ, ఆలా సైదమ్మ, పెద్దిపోయిన శ్రీలక్ష్మి, మౌలిక, మాధవి, అరుణ, సాయి, మరియమ్మ పాల్గొన్నారు.

ఇలా చేస్తే ఉన్నత శిఖరాలకు

- యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్
- ముగిసిన పాలిటెక్నిక్, ఎపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షల ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఉపాధ్యాయుల సూచనలు పాటించడం, శ్రద్ధగా చదవడం, క్రమశిక్షణ ద్వారా జీవితంలో ఉన్నత స్థితికి చేరొచ్చని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అన్నారు. పదో తరగతి పూర్తి చేసిన 60 మంది విద్యార్థులకు జెవివి, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పండరీపురంలోని ఏలూరి సిద్ధయ్య విజ్ఞానక కేంద్రంలో పాలిటెక్నిక్, ఎపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షలకు నెలరోజులుగా ఉచిత శిక్షణిచ్చారు. శిక్షణ ముగింపు సందర్భంగా

సత్కారం పొందుతున్న శిక్షణిచ్చిన ఉపాధ్యాయులు

బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా సామాజిక స్పృహ కలిగి ఉండాలని, సమాజం, విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనించాలని సూచించారు. అనంతరం శిక్షణిచ్చిన ఉపాధ్యాయులు నిమ్మల శ్రీనివాసరావు, లావు నాగసంజీవరావును సత్కరించారు. కార్యక్రమంలో టియుఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి కె.తిరుపతిస్వామి, చిలకలూరిపేట పట్టణ, మండల బాధ్యులు ఎస్.కె.షంషుద్దీన్, కె.అరుణ, టి.సుధాకరహరిప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.నవిత, చిలకలూరిపేట మండల భాధ్యులు కె.రమాదేవి, యు.సిద్దు, గణ, సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు : జెసి

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వ యంతో భూ యజమానులకు సిసి ఆర్‌సి యాక్ట్‌పై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్ నుండి జెసి రాజకుమారి రెవెన్యూ అంశాలు, గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు, హౌసింగ్, వ్యవసాయ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జెసి మాట్లాడుతూ జిల్లాలో సిసిఆర్‌సి కార్డులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు మంజూరు చేసేందుకు గ్రామ స్థాయిలో వ్యవసాయ సహాయకులు, విలేజ్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేసేలా మండల స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం కోసం నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రైతు భరోసా పథకం అర్హుల జాబితాను గురువారం నాటికి సిద్దం చేయాలన్నారు. అభ్యంతరం లేని భూములలోని నివాసాలను

రెగ్యులైజ్ చేసేందుకు జారీ చేసిన ఉత్తర్వులపై విస్తత ప్రచారం కల్పించి, అర్హత వున్నవారితో దరఖాస్తు చేయించాలన్నారు. వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని మే 19వ తేది నుండి ప్రతిరోజూ సచివాలయాల్లో నిర్వహించేలా షెడ్యూల్‌ను యంపీడీఓలు వెంటనే అందించాలన్నారు. గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్మశాన వాటికలను క్షేత్రస్థాయిలో యంపీడీఓ లు, తహశీల్దార్లు పరిశీలించి ఫోటోతో సహా వివరాలను గురువారం నాటికి అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావు, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, పంచాయితీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధికూలీల వేతన బకాయలు వెంటనే చెల్లించాలి

22న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

పలుచోట్ల పని ప్రదేశాలను పరిశీలించిన వ్యకాస, ప్రజాసంఘాల నాయకుల

ప్రజాశక్తి - పెదకాకాని

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు జరపాలని కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెదకాకాని మండలం నంబూరులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం అమలు తీరు తెన్నులు, కూలీల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు పలు సమస్యలను నాయకులకు తెలిపారు. ఎండ మండిపోతుందని కనీసం మంచినీళ్లు, మజ్జిగ ఏర్పాటు చేయాలని కోరారు. నెలల పర్యంతం వేతనాలు బకాయలు ఉన్నాయని వాటిని ఇప్పించాలని నాయకులను కోరారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడారు. అనేక ఉద్యమాలు పోరాటాలతో వామపక్షాల చొరవతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని సాధించుకున్నట్టు చెప్పారు. సంవత్సరంలో ఒక కుటుంబానికి 100 పనిదినాలు వేతనం రూ.267 ఇవ్వాల్సివుండగా ఎక్కడా రూ.150 మించి వేతనాలు రావడంలేదన్నారు. సంవత్సరంలో కేవలం 30 పనిదినాలు కూడా చేపట్టడం లేదన్నారు. మే నెలలో ఎండలు తీవ్రంగా ఉంటున్నాయని చట్టం ప్రకారం వేతనంలో 3వంతు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని మేట్ల వ్యవస్థ కొనసాగించాలని వారికి పారితోషకం ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో వడదెబ్బ తగలకుండా నీడ మంచినీరు మజ్జిగ సప్లై చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధుల కేటాయింపు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందని ప్రతిరోజు

నంబూరులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న పాశం రామారావు

రెండు పూటలా పనిచేయాలనే నిబంధనలు ఉపసంహారించుకోవాలని కూలీలకు పే స్లిప్పులు ప్రతివారం వేతనాలు ఇవ్వాలని, తాగునీటికి రూ.5, పలుగు,పార పదునుపెట్టుకోవడానికి రూ.10 ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ సమస్యల పరిష్కాలకు 22న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గత సంవత్సరం ఉపాధిహామీ పనులు చేసిన కూలీలకు మండలంలో రూ.12లక్షల బకాయిలు ఉన్నాయని, వెంటనే పాత బకాయిలు తీర్చాలని కేంద్రప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. పట్టణాలలోకూడా ఉపాధిహామీ పనులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధిహామీ పనులు చేస్తూ మృతి చెందిన కూలీలకు వెంటనే నష్టపరిహారం వారం రోజుల్లో చెల్లించాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం నంబూరు శాఖ కార్యదర్శి యం శ్రీనివాసరావు, నాయకులు అప్పిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముళ్లకంప తొలగించేప్పుడు గాయాలవుతున్నాయి

ఫస్ట్‌ఎయిడ్ కిట్ కూడా లేదు : నాయకుల ముందు కూలీల ఆవేదన

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశాల్లో మంచినీరు అందజేయాలని, ఆరోగ్య కార్యకర్త ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసు, సిఐటియు జిల్లా నాయకులు కె.నళినికాంత్ డిమాండ్ చేశారు. బుధవారం గుంటూరు రూరల్ మండలంలోని జొన్నలగడ్డ గ్రామం, తాడికొండ మండలంలోని లామ్ గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. పని చేసేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఇచ్చేవారిని ఇప్పుడు ఇవ్వట్లేదన్నారు. ముళ్ల కంప తొలగించేటప్పుడు కాళ్లకు, చేతులకు ముళ్ళు గీసుకొని గాయాలైతే కనీసం టించర్ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసిన మూడు నాలుగు వారాలకు కూడా డబ్బులు అందట్లేదన్నారు. మేట్లకు గతంలో రెండు రూపాయలు ఇచ్చేవారని, అవి కూడా ఇప్పుడు ఇవ్వట్లేదన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి, చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని విమర్శించారు. కనీస వేతనం రూ.272లు నిర్ణయించి గతంలో ఇచ్చిన సదుపాయాలన్నీ తొలగించారన్నారు. పలుగు సాన పట్టించడానికి రూ.150లు

తాడికొండలో ఉపాధి కూలీల సమస్యలను వింటున్న ఈమని అప్పారావు, కె నళిని కాంత్ తదితరులు

అవుతుందని కూలికి వచ్చే డబ్బులు పలుగు సాన పట్టించడానికి సరిపోతాయన్నారు. పలుగు, పారకు ప్రత్యేకంగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉంటున్నాయని, వడగాలిపులు వీస్తున్నాయని ఎండలో పని చేయడం వల్ల వడదెబ్బ తగిలె ప్రమాదం ఉందని అందువల్ల కూలీలకు మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తక్షణం అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే రెండుసార్లు ఫోటో తీసే విధానం కూడా ఎత్తివేయాలని పనిచేసిన తర్వాత ఫోటో ఆన్లైన్‌లో ఎక్కించడం కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఉపాధి హామీని రక్షించుకోవటానికి వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈనెల 22న గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున ఉపాది కూలీలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధి కూలీల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ యంపి డిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌కి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ దుగ్గిరాల మండల గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ప్రతి గ్రామంలో రెండు నుంచి మూడు వారాల వేతన బకాయిలు ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని కోరారు. వేసవి అలవెన్సు అమలు చేయాలని మంచినీరు మజ్జిగ సప్లై చేయాలన్నారు. కార్యక్రమంలో పి. శ్రీరాములు యం సాంబశివరావు అమ్మిరెడ్డి వి. సాంబశివరావు పాల్గొన్నారు.

నాలుగు వారాలుగా వేతనాలివ్వలేదు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరు ఉపాధి కూలీలతో కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ బుధవారం మాట్లాడారు. పనులను పరిశీలించారు. కూలీలు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న తమ సమస్యలను

తెలిపారు. ప్రధానంగా సరైన కొలతలు తెలియట్లేదని, పే స్లిప్పులు ఇవ్వటం లేదని అన్నారు. నాలుగు వారాల నుంచి డబ్బులు రాలేదని అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతు ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారం కోసం 22వ తేదీన గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నామని, ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం సచివాలయంలో వినతి పత్రం ఇచ్చారు.

కృష్ణాయపాలెం టిడ్కో గృహాల వద్ద సిపిఎం ఆందోళన

టిడ్కో గృహాల వద్ద సిపిఎం ఆందోళన

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

టిడ్కో ఇళ్లను పేదలకు కేటాయించాలని కృష్ణాయపాలెంలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతు రాజధానిలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా చేస్తున్నారని, తక్షణం మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. నాలుగు సంవత్సరాల నుండి లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు అప్పగించకుండా కాలయాపన చేస్తున్నారని, ముఖ్యమంత్రి పుట్టినరోజు న, కొత్త సంవత్సరం, సంక్రాంతి, ఉగాది చివరకు మే డే కు లబ్ధిదారులకు ఇల్లు అప్పగిస్తామని ఆర్భాటంగా ప్రకటన లు చేస్తూ , వాయిదాలు పై వాయిదాలు వేస్తున్నారని తెలిపారు. సంవత్సరాల తరబడి ఇల్లు రాక తీవ్ర నిరాశతో ఉన్న టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారని, అద్దెల భారం మోయలేక ఆందోళన చెందుతున్నారని చెప్పారు. రాజధాని లోని నిడమర్రు, నవులూరు, కృష్ణయ పాలెం, తాళ్ళయి పాలెం, ఐనవోలు, తుళ్లూరు, దొండపాడు, అనంతవరం ప్రాంతాలలో నిర్మితమై ఉన్న 5024 టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎస్కే ఎర్ర పీరు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

వైసిపి కార్పొరేటర్ల అసంతృప్తి

వంగల హేమలత రాజీనామా అస్త్రం - అదే బాటలో మరికొందరు

సమన్వయంతో పనిచేయండి : వైసిపి ప్రజా ప్రతినిధుల సూచన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు 44వ డివిజన్ కార్పొరేటర్ వంగల హేమలత బుధవారం రాజీనామా అస్త్రం సంధించారు. నగర పాలక సంస్థలో తమకు ఎదురవుతున్న అవమానాలు ఎదురవుతున్నాయని, నిధులు ఇవ్వడం లేదని ఆశించిన అభివృద్ధి జరగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమావేశంలో ఈమేరక ఆమె రాజీనామాలేఖలను ఎమ్మెల్యే మద్దాలి గిరి, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నంకు అందచేశారు. ఇందుకు వారించిన అప్పిరెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులుమాట్లాడుతూ నగర సమగ్రాభివృద్ధికి కంకణబద్దులు కావాలని కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ల సూచించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా డివిజన్ల పరిధిలో జరుగుతున్న పనుల తీరుతెన్నులపై ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు, పార్టీ కన్వీనర్లతో కలిసి సమీక్షించారు. గుంటూరులో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు అప్పిరెడ్డి చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో భారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ల అభీష్టం మేరకు అన్ని డివిజన్లలో ప్రగతి పనులు పక్కాగా అమలు జరిగేలా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు వీలుగా తొలుత అన్ని ప్రాంతాలలో సైడు కాలువల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఎక్కడా వీధి లైటు వెలగడం లేదన్న మాటే వినబడకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. సమావేశంలో కార్పొరేటర్లు యక్కల మారుతీ కోటిలింగారెడ్డి, బోడపాటి ఉషాకిషోర్, శ్రీవల్లి, గోపీ శ్రీనివాస్, మార్కెట్‌బాబు, యోగేశ్వరరావు, ఈచంపాటి వెంకటకష్ణ(ఆచారి), షేక్ రోషన్, అందుగుల సంతోష్, పార్టీ నగర నేతలు బందా రవీంద్రనాద్, దుగ్గెంపూడి వెంకట్రామిరెడ్డి, ఆనం సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రోజుకొకరికి కుక్కకాటు

- నెలకు సగటున 30 మంది బాధితులు
- తీవ్రంగా వీధి కుక్కల బెడద

ప్రజాశక్తి - రెంటచింతల

16-44-37-25-13.... ఇదేదో లెక్కలు, కొలతలకు సంబంధించిన వ్యవహారం కాదు.. మండలంలోని వివిధ గ్రామాల్లో గత జనవరి నుండి బుధవారం వరకూ నెలల వారీగా కుక్కకాటకు గురైన వారి సంఖ్య. సగటున నెలకు 30 మంది.. రోజుకు ఒకరు చొప్పున కుక్కకాటకు గురవుతున్నట్లు ఈ గణాంకాలు చెబుతున్నాయి. మండలంలో వీధి కుక్కల బెడద తీవ్రమైంది. వీటివల్ల వాహన చోదకులు, పాదచారులు, వృద్ధులు హడలిపోతున్నారు బాధితుల్లో ఎక్కువగా వృద్ధులు, చిన్నారులు ఉంటున్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా ఏర్పడి దాడి చేస్తున్నాయని, రాత్రి వేళలో లేగ దూడలు, గొర్రెలపై దాడి చేసి చంపుతున్నాయని పోషకులు వాపోతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోపోవడంతో కుక్కలతోపాటు సమస్య రోజురోజుకూ పెరుగుతోంని స్థానికులంటున్నారు. గత జనవరిలో ఇప్పటి వరకు కుక్కకాటకు గురైన వారి వివరాలను పరిశీలిస్తే వరుసగా జనవరి నెల 16, ఫిబ్రవరి 44, మార్చి 37, ఏప్రిల్ 25, మే 13 (17వ తేదీ నాటికి) మంది ఉన్నారని రెంటచింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వాస్పత్రికి వచ్చిన వారి వరకే వీరు. ఇంకా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లిన వారి సంఖ్య కలిపితే అధికంగా ఉండే అవకాశం ఉందని, తీవ్రమైన ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కొనసాగుతున్న మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం (పిఎస్‌వికె) ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం 6వ రోజు కొనసాగింది. అనుముల గోవిందమ్మ, కుమారులు బుధవారం సమకూర్చిన మజ్జిగ పంపిణీని అనుముల వీరబ్రహ్మం, రాంబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎస్‌వికె నిర్వాహకులు పి.సూర్యప్రకాశరావు, జె.రాజకుమార్, ఎ.వెంకట్ నారాయణ, జి.రజని, ఎం.హరిపోతురాజు, ఆర్.పురుషోత్తం, కె.జగన్ పాల్గొన్నారు.

రేగుల మాన్యంలో బోరు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారణ కోసం రూ.18 లక్షలు మంజూరైనట్లు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.నర్సిరెడ్డి చెప్పారు. ఐదు గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో 9 బోర్లు వేయనున్నామని, ఒక్కో బోరుకు రూ.2 లక్షలు కేటాయించామని చెప్పారు. ఈ మేరకు రేగుల మాన్యంలోని ఎస్టీ కాలనీలో బోరు పనులను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి డి.చౌడేశ్వరి, సర్పంచ్ పి.పుష్పావతి రామయ్య, వైసిపి నాయకులు ఎం.ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి - అమరావతి : వాహనాలు నడిపేటప్పుడు చోదకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సిఐ ఎవి.బ్రహ్మం సూచించారు. మండల కేంద్రమైన అమరావతిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వాహనదార్లకు అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదన్నారు. అతివేగం ప్రాణానికే ముప్పని చెప్పారు.

వచ్చేనెల బహుజనుల ఆత్మగౌరవ సభ

ప్రజాశక్తి - చిలకలూరిపేట : వైసిపి అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ బహుజన ఆత్మగౌరవ సమితి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. చిలకలూరిపేటలో జూన్ మొదటి వారంలో బహుజనుల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను నవతరం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు.

పోలూరి నాగులు మృతి

ప్రజాశక్తి - నరసరావుపేట

సిపిఎం కార్యకర్త పోలూరు వెంకటేశ్వర్లు తండ్రి పోలూరి నాగులు (80) బుధవారం తెల్లవారుజామున మరణించారు. కొద్దికాలంగా స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో ఇంటి వద్దనే చికిత్స పొందుతున్న నాగులు వృద్ధాప్యం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగిలడంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, సిపిఎం మండల కార్యదర్శి ఎం.పిచ్చిరెడ్డి, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, సిఐటియు నాయకులు ఉన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న అటవీశాఖాధికారులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పజాశక్తి-ఈపూరు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హరికుమార్ అన్నారు. పర్యావరణ పరిరక్షణపై మండల కేంద్రమైన ఈపూరులో బుధవారం అవగాహన కల్పించారు. అడవులను సంరక్షించుకోవాలని, అడవులు అంతరిస్తే వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తాయని చెప్పారు. అడవులకు నిప్పు పెట్టవద్దని, అడవిలో జంతువులకు, పక్షులకు హాని కలిగించొద్దని చెప్పారు. మొక్కల పెంపకాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడంతోపాటు అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించాలన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో పర్యావరణ హిత జీవనశైలిపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారులు ఎ.నాగేశ్వరరావు, ఆర్.లక్ష్మణ్ నాయక్, ఎస్.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఎంఎంసి ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి-ఈపూరు

ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే మినహా బయటకు వెళ్లొద్దని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక మార్కెట్ యార్డు సమీపంలోని చెక్‌పోస్ట్ వద్ద వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి మురళీధర్ వైసిపి నాయకులు ఎస్.బుచ్చయ్య, కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న నాయకులు

మృతుని కుటుంబానికి పత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సంక్రాంతిపాడులో గద్దె సునీల్ అనే రైతు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో మృతుని కుటుంబానికి పత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ.20 వేలను మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు సమకూర్చారు. ఈ మొత్తాన్ని మృతుని కుటుంబానికి టిడిపి నాయకులు బుధవారం అందించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బి.సత్యనారాయణ, సినియర్ నాయకులు ఎం.సాంబశివరావు, టి.శ్రీరాములు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఇరుకుపాలెంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి మండల అధ్యక్షులు బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైవి ఆంజనేయులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం సత్తెనపల్లి - నరసరావుపేట ప్రధాన రహదారిలో వెళుతున్న ప్రజలు, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, వాహనదారులు, బాటసారులు కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కె.రామకష్ణ, ఎ.అమరేశ్వరరావు, పి.పెద్దిరాజు, ఆర్.నానయ్య, ఆర్.దేవేంద్రరావు, సర్పంచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్షతగాత్రునికి పరామర్శ

మండలంలోని బొల్లవరానికి చెందిన చింతపల్లి సాల్మన్ రాజు ఇటీవల కారు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన్ను వైవి ఆంజనేయులు బుధవారం పరామర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంతో ముందడుగు వేయాలని ధైర్యం చెప్పారు. తన వ్యక్తిగతంగా ఆర్థిక సాయం చేశారు. పరామర్శించిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు బి.నాగేశ్వరరావు, సర్పంచ్‌లు చంద్రశేఖర్, యల్లమంద, దేవేంద్రరావు, నరేంద్ర, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'తల్లిదండ్రులకు విజ్ఞప్తి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పిల్లలు సరదాగా చేసే కొన్ని పనులు వారి ప్రాణాలకే ప్రమాదం తెస్తాయని, ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ సూచించారు. ఈ మేరకు జయ జయ సాయి ట్రస్ట్, చిలకలూరిపేట శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం ఆధ్వర్యంలో 'తల్లి దండ్రులకు విజ్ఞప్తి' పేరుతో పోస్టర్‌ను బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. వేసవి సెలవుల్లో పిల్లలను ఎటు వెళ్తున్నారో గమనించాలని, చెరువులు, వాగులు, నదులు, సముద్రాలు దగ్గరికి ఎవరి పర్యవేక్షణా లేకుండా పంపవద్దని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజి, సిద్దు సుబ్బారావు పాల్గొన్నారు.

18న 'చలో గుంటూరు'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఐదేళ్లకు పైగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు గత ఏడాది వరకు కేంద్ర ప్రభుత్వం జీతాలు చెల్లించిందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత వదిలేయడం, రాష్ట్ర ప్రభుత్వము పట్టించుకోకపోవడంతో గ్రీన్ అంబాసిడర్ల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. దుగ్గిరాలలో బుధవారం నిర్వహించిన గ్రామపంచాయతి కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నేతాజీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అసలే అంతంత మాత్రం ఆదాయాలతో నెట్టుకొస్తున్న అత్యధిక గ్రామపంచాయతీల గ్రీన్ అంబాసిడర్లకు తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి జీతాలు చెల్లించేందుకు నిర్ణయం చేయకపోతే అత్యధిక గ్రామపంచాయతీలలో వారిని తొలగించే అవకాశం ఉందని, తద్వారా గ్రామాలలో పారిశుధ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, వేలాదిమంది గ్రీన్ అంబాసిడర్ల కుటుంబాలు పనులు కోల్పోయి వీధిన పడాల్సి వస్తుందని అన్నారు. పార్ట్ టైం, టెండర్ కార్మికుల రెన్యువల్ ఆర్డర్లు ఏడాది పొడుగునా మంజూరుకు నోచుకోవడం లేదని, అధికారులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తక్షణమే ఆర్డర్లు జారీ చేయాలని కోరారు. రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో ఏళ్ల తరబడి వీరు జీతాల పెంపుదలకు నోచుకోవడం లేదని, ఈ ఏడాది రెన్యువల్ ఆర్డర్ల సందర్భంగా అందరికీ ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతి కార్మికుల సమస్యల పరిష్కారానికి మే 18న జరిగే చలో గుంటూరు కార్యక్రమంలో జిల్లాలోని గ్రామపంచాయతి కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పెరవలి శ్రీరాములు, సిఐటియు నాయకులు బాలరాజు, యూనియన్ మండల నాయకులు బి.నరసింహారావు, పి.కోటేశ్వరరావు, కే.దీన కుమారి, కె.రత్నజ్యోతి పాల్గొన్నారు.

దుగ్గిరాలలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ

మంగళగిరిసిఐటియు కార్యాలయంలో మాట్లాడుతున్న వై.నేతాజీ

సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోండి

ప్రజాశక్తి-మంగళగిరి

వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్మికులు సంఘటితంగా ఉండి ఉద్యమించి సమస్యలను పరిష్కరించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. మంగళగిరి సిఐటియు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సిఐటియు నాయకుల విస్తృత స్థాయి సమావేశం బుధవారం రాత్రి జరిగింది. ఈ సమావేశానికి జిల్లా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు అధ్యక్ష వహించారు. నేతాజీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంగళగిరి నియోజకవర్గంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవడానికి ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఇలాంటి తరుణంలో కార్మికులను సంఘటిత పరచాల్సిన అవసరం ఉందని అన్నారు. మంగళగిరి నియోజక వర్గంలో, కార్పొరేషన్ లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులు, అసంఘ టిత రంగ కార్మికులు, ఎయిమ్స్ లో పని చేస్తున్న కార్మికులు, ఎన్నారై ఆస్పత్రిలో చేస్తున్న కార్మికులు తమ సమస్యల పరి ష్కారం కోసం పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని , కనీస వేతన చట్టం కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రోడ్ల మీదకు నిరసనను తెలియజేసినందుకు రానివ్వకుండా నిర్బంధం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారందరినీ జైల్లో పెట్టేందుకు పూనుకున్నారని విమర్శించారు. ఇలాంటి స్థితిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్య మించాలని పిలుపు నిచ్చారు. ఎయిమ్స్‌లో ఇటీవల తొలగించిన కార్మికులను పనిలో పెట్టేందుకు జరిపిన పోరాటాన్ని అభినందించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, సిఐ టియు జిల్లా నాయకులు ఎం రవి, ఎస్ ఎస్.చంగయ్య, ఎం భాగ్యరాజు, జై బాల రాజు, బి వెంకటేశ్వర్లు, జేవి రాఘవులు, వై .కమలాకర్ పాల్గొన్నారు.

వరగానిలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండలంలోని వరగానిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను మాజీ మంత్రి, ప్రత్తి పాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత బుధవారం ప్రారం భించారు, అనంతరం నాగులపాడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నూతనంగా నిర్మించిన ఆఫీసు బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు, తర్వాత పెదనందిపాడులోని ఏఈఎల్‌సీ చర్చి ప్రతిష్ట కార్య క్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ కాసింపీరా, పెదనంది పాడు ఎంపిపి తమలపాకుల హెబ్సిబా, సర్పంచ్ దాసరి పద్మాకర్‌రావు, గుంటూరు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు చెరుకూరి సాంబశివరావు, వైస్ సర్పంచ్ దివ్వి రాంబాబు, ఎంపిటిసి-1 మేడిద మాలతి పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ

ప్రజాశక్తి-తెనాలి

వేసవి తీవ్రత దృష్ట్యా స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ బి.జనార్ధనరావు బుధవారం ప్రారంభించారు. తొలుత స్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది వివరాలు, పెండింగ్ కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భ:గా డిఎస్పి మాట్లాడుతూ స్టేషన్‌తో పాటు పక్కనే ఉన్న కోర్టులు, ట్రెజరీ, తహశీల్దార్ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి చలివేంద్రం ఉపకరిస్తుందన్నారు. ఎస్ఐ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

బాబురావుకు జ్ఞాపిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

తబల కళాకారుడు బాబురావుకు సన్మానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీ ఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్‌లో బుధవారం ఎన్టీఆర్ నటించిన 'దేవుడు చేసిన మనుషులు' చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శతాబ్ది ఉత్సవాల్లో రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో డోలక్, తబల విద్వాంసులు కోసురు బాబురావు ను పార్టీ నాయ కులు 36 వార్డు నాయకులు తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, పినపాటి రవీంద్ర, వి.వెంకటేశ్వరరావు, టి సురేష్, పి దుర్గ, కె సత్యనారాయణ తదితరులు ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్క రించారు. థియేటర్ కమిటీ సభ్యులు డాక్టర్ అయినాల మల్లేశ్వర రావు, సోమవరపు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, సిహెచ్ రమేష్ బాబు, దేనిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్, నరసయ్య, రాధిక,లక్ష్మి, పూర్ణాచరి, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు.. పుస్తక పఠనం పెంపొందించుకోవాలి

తాడేపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణ శిబిరంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని గ్రంథాలయాధికారి కె.రమాదేవి కోరారు. శిక్షణా తరగతుల్లో భాగంగా ఆరు నుంచి పదోతరగతి విద్యార్థులకు పద్య పఠనం, ప్రముఖుల జీవిత చరిత్రపై విశ్లేషణ, ఇండోర్ గేమ్స్ వంటివి నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా పలు నీతి పద్యాలు, వాటి భావాలను ఉపాధ్యాయులు హుస్సేన్ వివరించారు.

శ్రద్ధగా వింటున్నారు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేకా అమరా రెడ్డి భవన్‌లో జరుగుతున్న ఉచిత శిక్షణా శిబిరంలో సైన్స్ తదితర అంశాలను బోధిస్తున్నప్పుడు పిల్లలు శ్రద్ధగా వింటున్నారు. తమకు ఇచ్చిన డ్రాయింగ్‌ను అల వోకగా గీస్తున్నారు. ఇందులో కొంచెం వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. నాలుగు రోజుల నుంచి ఉత్సాహంగా సమ్మర్ క్యాంపు జరుగుతోంది. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జయలక్ష్మి, డి.సౌభాగ్యమ్మ, ఉపాధ్యాయులు సాంబశివరావు, క్లబ్ నిర్వాహకులు డి.దశరధరామిరెడ్డి, ఎస్.ముత్యాల రావు, వై.బర్నబస్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల ప్రాధాన్యతను గుర్తించాలి

ప్రజాశక్తి, పెదనందిపాడు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా గ్రంథాలయాల ప్రాధాన్యతను మరవకూడదని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. శాఖా గ్రంథాలయం, పెదనందిపాడులో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబి రాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమావేశానికి గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ నీతి కథలు, చిత్రలేఖనం, సృజనాత్మక కత్యాలు, ఆటలు నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. పుస్తక పఠనం వలన జ్ఞానం కలుగుతుందని తెలిపారు. గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని మాట్లాడుతూ జూన్ 11 వరకు నిర్వహించనున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆడుకోవడానికి కేరమ్ బోర్డును కొనుగోలు చేశారు. ఆటలు, నీతి కథలు, అభినయ గేయాలు, చిత్రలేఖనం అంశాలపై తర్ఫీదు పొందారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జి. రమేష్, జి.సాయిబాబు, మంజుల పాల్గొన్నారు.

నేడు ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎంబి విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో గురువారం నుంచి తాడేపల్లి సుందరయ్య నగర్‌లోని లీలా సుందరయ్య కళా వేదికపై ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు ప్రారంభమవుతాయని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు కొట్టె కరుణాకరరావు, ఎస్కె బాష తెలిపారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు జరిగే ఈ శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర బాలోత్సవాల కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు ప్రారంభిస్తారని చెప్పారు. వేలాది మందికి శిక్షణ ఇచ్చిన ఎం.రత్నకమల్ (ఎంఎ లిటిరేచర్) కోచింగ్ ఇస్తారని చెప్పారు. నేటి నుంచి 20 రోజుల పాటు ఈ శిక్షణను అందరూ వినియోగించుకోవాలని కోరారు.

21న పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న మట్టుపల్లి మోహన్

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ విద్యాసంస్థల్లో 10వ తరగతి చదివి 2023 ఏప్రిల్‌లో జరిగిన పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేట్ సిలబస్, ఐసిఎస్ఇ సిలబస్‌లో 550 ఆపైన, సిబిఎస్ఈ సిలబస్‌లో 450 ఆపైన మార్కులు పొందిన విద్యార్థులకు ఈనెల 21వ తేదీన సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేట 3/7లోని పవన్‌పుత్ర క్యాంపస్‌లో సన్మానం, ప్రతిభా పురస్కారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమానికి హాజరవుతున్న విద్యార్థులు వారి గుర్తింపు కార్డు(స్కూల్ ఐడి/ ఆధార్), పదవ తరగతి పరీక్షల్లో సాధించిన మార్కుల జాబితా(ఇంటర్నెట్ కాపీ) తీసుకొని రావాలని తెలిపారు. అలాగే విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం 9248722218, 8978180847 నంబర్లలో సంప్రదించాలన్నారు.

మాట్లాడుతున్న భాస్కర్

కిట్స్‌లో వరల్డ్ టెలీ కమ్యూనికేషన్ డే

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఇసిఇ విభాగం, ఐఇటిఇ ప్రొఫెషనల్ బాడీ సంయుక్తంగా బుధవారం వరల్డ్ టెలీ కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీరు ఈఆర్ భాస్కర్ బండి, ఐఇటిఇ ఛైర్మన్ డాక్టర్ బి.రాజశేఖర్, ట్రెజరర్ డాక్టర్ బి.సూర్యప్రసాదరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాస్కర్ బండి మాట్లాడుతూ ఎంపవరింగ ది లీస్ట్ డెవలప్డ్ కంట్రీస్ త్రూ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ అనే అంశంపై ఇంటర్నెట్ ఫెసిలిటీస్ గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఏవిధంగా అభివృద్ధి చెందాయి, ప్రజలు వాటిని ఎలా ఉపయోగించుకుంటున్నారో వివరించారు. 1జిబి డేటాను డౌన్‌లోడ్ చేయటానికి గతంలో 36 గంటలు సమయం పడితే ప్రస్తుతం 8 సెకన్లు సరిపోతుందన్నారు. 4జి, 5జి, 6జి డేటా అభివృద్ధి వల్ల దేశాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందవచ్చు అనే అంశాన్ని వివరించారు. కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎన్.ఆదినారాయణ, ఐఎస్ఎఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.పూర్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు

తెలియనిది తెలియజేయడమే కర్తవ్యం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు తెలియని విషయాలను తెలియజేయడమే ఉపాధ్యాయుల లక్ష్యంగా ఉంచుకోవాలని ఎన్ఐటీ రూర్కెల డైరక్టర్ ప్రొఫెసర్ కె.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డీన్ ప్రమోషన్స్, కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ అఫైర్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో ' అట్రిబ్యూట్స్ ఆఫ్ గుడ్ టీచింగ్ ఇన్ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్ ' అనే అంశంపై ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కే.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు తప్పులు చేసినప్పుడు వారిని దండించకుండా, సున్నితంగా తెలియజేసి సన్మార్గంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యార్థులకు బోధించే విషయాలను కష్టంగా కాకుండా ఇష్టంతో, సులువుగా బోధించినప్పుడే ఉత్తమ ఫలితాలను అందుకోగలమన్నారు. మంచి వ్యక్తిత్వం, తగినంత జ్ఞానం, పరిశోధనలంటే ఎంజాయ్ చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఎప్పుడూ ఒకే విధంగా మూసధోరణిలో పనులు చేసుకుంటూ వెళితే కొన్నాళ్లకే బోరు కొట్టేస్తుందని, పరిధిని దాటి సులువైన పద్ధతుల కోసం ఆలోచించాలన్నారు. చేసే పనులను కాస్త కొత్తగా, సృజనాత్మకంగా చేయడానికి ప్రయత్నించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ సేవలను వేగవంతంగా ప్రజలకు అందించేందుకు గ్రామ స్థాయిలో సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, వెల్ఫేర్, ఎడ్యూకేషన్ సెక్రెటరీలకు సంక్షేమ పథకాలు, అర్జీల పరిష్కారంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల దరఖాస్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్జీలు నిర్దేశిత గడువు కంటే ముందే పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వెల్ఫేర్, ఎడ్యూకేషన్ సెక్రటరీలు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని, డ్రాప్ అవుట్స్ లేకుండా ప్రతి విద్యార్థి పై తరగతులలో చేరేలా వాలంటీలర్ల ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. పేద విద్యార్థులను సంక్షేమ హాస్టల్స్‌లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ డిడి డి. మధుసూదనరావు సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మీ, గుంటూరు డివిజన్ డిఎల్‌డిఓ సుజాత, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సారెడ్డి తదితరులు ప్రసంగించారు.

ప్రకటనల బోర్డులకు ఫీజులు చెల్లించాలి : కమిషనర్

నగరంలో హోర్డింగ్‌లు, బోర్డులు తొలగించిన సిబ్బంది

ప్రజాశక్తి-గుంటూరు

అనధికార హోర్డింగులను తొలగిస్తున్న సిబ్బంది

ప్రతి ప్రకటన బోర్డుకు నగరపాలక సంస్థకు తగిన ఫీజులు చెల్లించాలని, ఫీజులు చెల్లించని బోర్డులను తొలగిస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఫీజులు చెల్లించని, అనధికార హోర్డింగులు, బోర్డులను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రకటనల హోర్డింగ్స్ యజమానులు మీడియా డివైజ్ డిస్‌ప్లే ఫీజులు సక్రమంగా చెల్లించాలని, లేకుంటే సదరు బోర్డులను తొలగించి, ఫీజుల వసూళ్లకు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. నగరంలో వార్డు సచివాలయాల వారీగా అనధికార బోర్డులు తొలగింపునకు పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ప్రకటనల బోర్డుల నిర్వహకులు తప్పనిసరిగా బకాయిలతో పాటు ప్రస్తుత ఏడాది డిమాండ్ కూడా చెల్లించాలన్నారు.

లే అవుట్ అభివృద్ధి పనులకు కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు

నవరత్నాలు - పేదలకు ఇళ్ల పథకంలో భాగంగా ఎన్టీఆర్, గుంటూరు జిల్లా లకు చెందిన పేదలకు సెంటు స్థలం పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన జంగిల్ క్లియరెన్స్, ప్లాట్లు చదును, హద్దు రాళ్ళు పాతడం లాంటి పనులు లే అవుట్‌లలో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. లే అవుట్ లలో జరుగుతున్న పనులను బుధవారం జిల్లా కలెక్టరు ఎం వేణు గోపాలరెడ్డి శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, ఆర్డీవో ప్రభాకర రెడ్డితో కలిసి పరిశీలించారు. పేదలకు సెంటు స్థలం పంపిణీకి సంబందించిన పట్టాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందించ నున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు బహిరంగ సభకు అనువైన స్థలం కోసం పరిశీలన చేశారు.

బహిరంగ సభకు స్థల పరిశీలనలో కలెక్టరు వేణు గోపాలరెడ్డి, ఇతర అధికారులు

తాతా సాంబశివరావుకు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన తాతా సాంబశివ రావుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పిహెచ్‌డిని ప్రధాన చేసినట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. కిరణ్మయి బుధవారం తెలిపారు. సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో పరిశోధన గ్రంథం సమర్పించి నందుకు డాక్టరేట్ ప్రదానం చేసింది. విభాగ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తాతా సాంబశివరావు కృష్ణా జిల్లాలో వీధి బాలల జీవనస్థితిగతులు అనే అంశంపై పరిశోధనకు చేశారు. ఈ సంద ర్భంగా పలువురు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ సాంబశివరావుకు అభినందనలు తెలిపారు.

రేపు ఆర్థోపెడిక్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బ్రోచరు ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ వర ప్రసాద్, ఎస్ఎస్‌వి రమణ తదితరులు

గుంటూరు మెడికల్ కళాశాల, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్తంగా ఈ నెల 19 వ తేదీన ఆర్థోపెడిక్ సెమినార్ (సి యం ఈ) వర్కుషాప్ 2023 ఆర్థోపెడిక్స్ విభాగం సెమినార్ హాలు లో నిర్వహిస్తున్నట్లు ఆ విభాగం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. వరప్రసాద్ తెలిపారు. జిజిహెచ్ ఆర్థోపెడిక్స్ విభాగంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశం లో ప్రొఫెసర్ ఎస్.ఎస్.వి. రమణతో కలసి ఆయన మాట్లాడారు. మోకాలు లోపల నరాలు తెగినా.. కండరాలు తెగినా చిన్న కీ హోల్స్‌తో సర్జరీ చేసే కార్యక్రమాన్ని మృతదేహం పై పి జి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. దేశంలో అక్కడక్కడా ఈ కార్యక్రమాలు జరిగినా, రాష్ట్రంలో తొలిసారిగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి శవాగారంలో చేస్తున్నామని అయన వివరించారు. వందమంది పీజీ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని ఆయన చెప్పారు. దీనికి సంబంధించి కరపత్రాన్ని ఆర్థపేడిక్స్ విభాగం వైద్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ యం. శివకుమార్, డాక్టర్ అద్దేపల్లి శ్రీనివాస్ డాక్టర్ బి మృదుల, డాక్టర్ వి మధుకర్, డాక్టర్ పి సుస్మిత పాల్గొన్నారు.

ఎగిరే ధిక్కార పతాకం కలేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

పిడికెడు ఆత్మ గౌరవం కోసం తెలుగు సమాజంలో దళిత ధిక్కార కవిగా, రచయితగా ప్రజా పాటల దళిత విప్లవ ఉద్యమకారుడిగా పత్రికల సంపాదకుడిగా నిడంబర జీవితాన్ని గడిపిన గొప్ప వ్యక్తి కలేకూరి ప్రసాద్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. బుధవారం అరండల్‌పేట లోని భీమ్ భారత్ కార్యాలయంలో కలేకూరి ప్రసాద్10వ వర్ధంతి సభ ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంకం శ్యామ్ అధ్యక్షతన నిర్వహించారు. పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ కలేకూరి ప్రసాద్ కృష్ణా జిల్లా కంచికచర్లలో జన్మించి, చిన్న వయసులోనే విప్లవ ఉద్యమాలకు ఆకర్షితుడయ్యాడన్నారు. కారంచేడు. లక్ష్మీపేట దళిత పోరాటం దాకా కత్తి పద్మారావు కేజీ సత్యంమూర్తి, బొజ్జా తారకంతో కలిసి క్రియాశీలకంగా పనిచేశారన్నారు. అంతేకాకుండా దళితుల ఆత్మగౌరవ పోరాటాలను తన రచనల ద్వారా హక్కుల ఉద్యమంలో దళితులు, స్త్రీలు, బీసీలు, మైనార్టీల హక్కుల సాధనకు తన చివరి శ్వాస వరకూ పోరాడిన గొప్ప ఆదర్శవాది కలేకూరి అని కొనియాడారు. ముందుగా కలేకూరి ప్రసాద్ చిత్రపటానికి మేకల వీరయ్య, టి.సురేష్, జల్ది మోహన్, దొడ్డ రాజేంద్రప్రసాద్ తదితరులు నివాళులర్పించారు.

నివాళులు అర్పిస్తున్న బీమ్ భారత్ నాయకులు